జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 3 ఏప్రిల్ 2026 పేజీలు : 14






2 లో..

## కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డు...
- ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల
- ఇందిరమ్మ జీవిత బీమా పథకం దేశానికే ఆదర్శం
- మంత్రి కోమటి రెడ్డి




వార్త 2లో

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



నాంపల్లి,ఏప్రిల్,02(ప్రజా జ్యోతి)

:హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో భక్తి, శ్రద్దలతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి మూల విరాట్ కి పంచామృతాభిషేకం చేశారు, అనంతరం ఉత్సవ విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు పంపిణి చేశారు. అనంతరం డీజే హనుమాన్, శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి దశదినకర్మలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

హాలియా,ఏప్రిల్2(ప్రజా జ్యోతి)

మండలంలోని కొరివేని గూడెం గ్రామానికి చెందిన దివంగత పసునూరు సుధాకర్ రెడ్డి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం కుటుంబ సభ్యులు పసునూరి సుధాకర్ రెడ్డి దశదినకర్మ నిర్వహించారు.కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కార్యక్రమంలో హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖం ్,గుర్రంపూడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి,గుర్రం అమరేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి,పండిత్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

- తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- లేటెస్ట్ టెక్నాలజీతో, అన్ని రకాల వైద్య సేవలు..
- హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్

వార్త 2లో



# కోదాడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

**కవితా రెడ్డి నియామకంతో బీజేపీలో నూతనోత్సాహం**

**సమన్వయంతో పార్టీని బలోపేతం చేస్తాం**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి**



**కోదాడ టౌన్,ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని పోయి సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**లేటెస్ట్ టెక్నాలజీతో, అన్ని రకాల వైద్య సేవలు..**

**హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్**

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**

నల్గొండ నగరంలోని ఆర్టీసీ కాలనీ బస్టాండ్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన భవనాన్ని, గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సందర్భంగా అతిథులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ నేడు నూతన భవన్లోకి ప్రవేశిస్తున్న హాస్పిటల్ డాక్టర్లకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.తక్కువ ఖర్చులోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేష్, డైరెక్టర్ హాస్పిటల్ రాపోలు అవంతు, డాక్టర్లు రాపోలు అనిల్ కుమార్,దేవి, నగర ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డు...**

**ప్రతి నియోజకవర్గనికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల**

**ఇందిరమ్మ జీవిత బీమా పథకం దేశానికే ఆదర్శం**

**మంత్రి కోమటి రెడ్డి**

**నల్గొండ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ప్రజల చెంతకే పాలనను తీసుకువచ్చి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. గురువారం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రానున్న మూడేళ్ల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తామని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న అన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నామని ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూల్‌తో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తామని అలాగే ఎల్ కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం అందించే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకం దేశానికే ఆదర్శమని సుమారు 3 కోట్ల 15 లక్షల మందికి దీని ద్వారా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో ఎవరైనా మరణిస్తే ఈ బీమా పథకం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తిప్పర్తి మండల అభివృద్ధికి సంబంధించి మంత్రి కీలక నిర్ణయాలను ప్రకటించారు. మండల కేంద్రంలో రూ. 60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రూ. 6 కోట్లతో జూనియర్ కళాశాల, రూ. 26 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మంజూరు చేశామని వీటికి సంబంధించి త్వరలోనే జీవో రానుందని చెప్పారు. గతంలో నిధుల కొరతతో ఆగిపోయిన 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను నెల రోజుల్లో పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ ఇళ్ల గృహప్రవేశాల కోసం తన సొంత నిధుల నుండి ప్రతి ఇంటికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తానని మంత్రి ప్రకటించడం విశేషం.మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తిప్పర్తి మండల సమాఖ్యకు రెండు బస్సులు మంజూరు చేయడంతో పాటు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. మహిళా సంఘాల ద్వారానే మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఓను అక్కడికక్కడే ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రిని తిప్పర్తికి తీసుకువచ్చి మరిన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామని మంత్రి



వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు పెద్ద ఎత్తున ఆర్థిక వెసులుబాటు కలిగిందని, మండలంలో కొత్తగా 352 రేషన్ కార్డులు మంజూరు చేశామని వివరించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. సర్పంచ్ రజిత అధ్యక్షతన జరిగిన ఈ సభలో అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సభావత్ బికోజీ నాయక్



తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సభావత్ బికోజి నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బాపన్ భాయ్ తండ గ్రామంలో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... నివాసాలు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులందరికీ రేషన్ కార్డులు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు. మొదటి విడతలు ఇందిరమ్మ ఇల్లు రానీ పేదలకు రెండో విడతలో మంజూరు చేపించడానికి కృషి చేస్తానని తెలిపారు. గత పదేళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు ఎప్పుడు గ్రామ సభలో నిర్వహించడం దాఖలాలు లేవని ఎద్దేవ చేశారు. ఈ గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఇచ్చే సలహాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే మందుల సామెల్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇన్ని అడ్డంకులు వచ్చినా మన గ్రామ అభివృద్ధి కోసం నిత్యం ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్తానని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):

బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలు గౌడ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గడ్డం ఉప్పలయ్య లు అన్నారు. గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపాన్నగౌడ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని, దళిత, బహుజనులను ఏకం చేయడానికి ఎంతో కృషి చేసి బహుజన రాజ్యం వైపు నడిపించిన వ్యక్తి పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం పీడిత వర్గాల పక్షాన పోరాడిన ధీరుడని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, పులుసు వెంకన్న గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, గుండగాని శ్రీనివాస్ గౌడ్, గుండగాని సుధాకర్ గౌడ్, తునికి నాగరాజు గౌడ్, కట్ల మల్లయ్య, తొట్ల సుధాకర్ గౌడ్, మద్దెల నర్సయ్య గౌడ్, చిర్ర నరేష్, వెంకన్న, బత్తుల జలంధర్ గౌడ్, బత్తుల శ్రీను, గుండగాని వెంకన్న పాల్గొన్నారు.

# కొత్త వీధిధీపాలు అమర్చిన మున్సిపల్ చైర్మన్ భీజన బాలమణి భాస్కర్

ఆలేరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని మెన్ రోడ పై బుధవారం సాయంత్రం కొత్త ఐ మాక్స్, బటర్ ఫ్లై లైట్లను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు దగ్గరుండి వేయించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలేరు పట్టణం ప్రజలకు ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి మెన్ రోడ్డు పై లైటింగ్ వ్యవస్థను మెరుగు పరచడానికి నేడు శ్రీకారం చుట్టారు ఆలేరు దుర్గా మాత ఆలయం నుండి పాలకేంద్రం వరకు పని చేయని వీధి దీపాల స్థానంలో కొత్త లైట్లు అమర్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వనరాశి మరియమ్మ



మార్క్, జూకంటి సంపత్, జెట్ట నీరజ సిద్దులు, వస్తం ఆంజనేయులు, యాట శివా, బిజన కళ్యాణి మధు, బొట్ల సంపత్, పాశికంటి సంపత్, పాకాల మౌనిక హరిష్, లో పాటు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ విజయ్ కుమార్, వీణజైనొద్దిన్, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తా




హాలియా,ఏప్రిల్(ప్రజా జ్యోతి)

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని హాలియా మున్సిపాలిటి రెండవ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి పథకం పేదలకు అందే విధంగా చూడాలని తెలిపారు. వార్డులో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సైదులు, జిపిఓ ప్రవీణ్, అంగన్వాడీ టీచర్ విజయ, వార్డు ఆఫీసర్ ఉమర్, వార్డు ప్రజలు వర్కాల మల్లారెడ్డి, గందే నాగరాజు, షేక్ గౌస్, తక్కెళ్ళపల్లి కృష్ణ, సంతోష్ రెడ్డి, రాజు, సయ్యద్, రమేష్ రెడ్డి, దేవేందర్, సతీష్ కుమార్, మహేష్, చంద్రశేఖర్, నవీన్, కోటేష్, కిషోర్, వంశీ, మొగులయ్య బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగం సంక్షేమ పథకాల కరపత్రిక ఆవిష్కరణ

మునగాల, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):

మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా విద్యుత్ రంగానికి సంబంధించిన సంక్షేమ పథకాల కరపత్రికను మునగాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫోర్ మెన్ కిషోర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "గృహ జ్యోతి" పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని తెలిపారు. అలాగే సౌర విద్యుత్ పంపుసెట్ల పథకం ద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో నిరంతరం ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.



సుమారు రూ.5 లక్షల విలువ గల సోలార్ పంపుసెట్లను 60 శాతం సబ్సిడీతో కేవలం రూ.2 లక్షల వన్టైమ్ పెట్టుబడితో రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా రైతులకు సంవత్సరానికి సుమారు రూ.20,000 వరకు లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా, వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకం కింద 1,60,380 మంది రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ కిషోర్, లైన్మెన్ రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయం..

హాలియా,ఏప్రిల్2(ప్రజా జ్యోతి)

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం అనుముల మండల పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ ఎడవల్లి వంశీకృష్ణారెడ్డి ఎండిఓ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సలహాదారులు ఎడవల్లి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ అక్బర్ ఖాన్, అంజాద్ ఖాన్, నల్లబోతు వెంకటయ్య, పేరూరు గోవిందు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# 27వ వార్డు లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలి

### బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండీ నాజీమ్





భువనగిరి,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం జలీలపూర్వ (వార్డు నెం. 27)యందు,మజీద్ (మస్జిద్ ఎ-సహబా),పక్కన గల మురికి,కాలువ సమస్య ను మరియు,కాలనీలో గుంపులు గుంపులుగా, తిరుగుతన్న కుక్కల సమస్యను త్వరి తగతిన, పరిష్కారం చేయాలనీ మున్సిపాలిటీ మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఎండీ నాజీమ్,ఎండీ ముజీబ్,ఈసందర్బంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణం,జలీల్ పూర్వ (వార్డు నెం. 27) యందు మజీద్ (మస్జిద్- ఎ-సహబా) పక్కన గల మున్సిపల్ మురికి కాలువ ఉన్నది,ఇట్టి కాలువపై గతంలో,కొంత మేరకు స్లాబ్ వేయగా,మిగిలిన భాగం ఓపన్ గా ఉంచడం జరిగింది. ఇట్టి,మురికి కాలువ చిన్నగా ఓపెన్ గా ఉండడం తో మురికి నీరు జామ్ అయ్యి దాని వల్ల ఈగలు,దోమలు వ్యాప్తి చెంది,మురికి కాలువ నుండి దుర్గంధం వస్తున్నది. దీని వల్ల కాలనీ వాసులు ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు పలురకాల వ్యాధుల బారిన పడుచున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.కాలువ నుండి వస్తున్న దుర్గంధం వల్ల కాలనీ వాసులు,నమాజ్ చేయుటకు (ప్రేయర్) వచ్చు సమాజీలకు కూడా పలు ఇబ్బందులు పదుచున్నారు. అదేవిధంగా కాలనీలో గుంపులు గుంపులుగా కుక్కలు తిరిగుతూ,కాలనీ వాసులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కావున వెంటనే ఇట్టి సమస్యను పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో బి,ఆర్,ఎస్,పార్టీ నాయకులు సైఫ్,జీషాన్,సోహెల్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టివేత

నార్కట్ పల్లి, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి): విశ్వసనీయసమాచారం మేరకు హైదరాబాద్ కబేలాలకు



తరలిస్తున్న గోవులను నార్కట్ పల్లి శివారులో గోవులను పట్టుకున్నామని స్థానిక ఎస్సై. విష్ణుమూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు వాహనంలో దాదాపు 10 గోవులను పట్టుకొని గోశాలకు తరలించామని మీడియాకు తెలిపారు. నార్కట్ పల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు పోలీసు వారిని అభినందించారు.

# గ్రామంలో ఉండే సమస్యలను పరిష్కరిస్తా

### ఆలేరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి



గ్రామంలో ఉండే ఏ సమస్యనైనా పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామ సర్పంచ్ మొగులని నర్సయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ ర్బనాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ముందు ఏర్పాటుచేసిన గ్రామసభ కు వారు హాజరై మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు ఎక్కడెక్కడ లేని స్థలాలను గుర్తించి తొందర్లోనే వీధి దీపాలను వెలిగేలాగా చూస్తా అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ సమస్యను లేకుండా చేస్తానన్నారు. గ్రామంలో విద్య వైద్యం పై యోగులకు సూచనలు తెలిపారు యువకులను క్రీడలలో రాణించాలని కోరారు. అన్ని పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కానకరాజు, ఉపసర్పంచ్ మౌనిక సురేష్, విద్యుత్తు లైన్ మెన్ కృష్ణారెడ్డి ,ఏఎన్ఎం మమత ,వార్డు సభ్యులు కారే రాజు, గడ్డమీది వెంకటేష్ , కందుల మధు, కందుల వినోద ,అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి, ఆశా వర్కర్ సుజాత ,వి బి కే కీర్తన, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత ,గ్రామస్తులు సుధా గాని సతరాజయ్య ,సీత శ్రీహరి ,అంగడి భిక్షపతి ,మాజీ ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,సిరిగిరి సారయ్య, అంగడి నాగేష్, గడ్డమీద యాదగిరి, కందుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ సమీపంలో బాంబుల కలకలం

## బాంబుల బ్లాస్టింగ్ తో దేవాలయానికి పెను ముప్పు

చింతపల్లి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)అక్రమ బ్లాస్టింగ్ లు మండలంలోని సంచలనం రేపుతున్నాయి. మైనింగ్, అక్రమ వెంచర్లు,ఫామ్ ల్యాండ్స్ లో ఉండే రాళ్ళ పగుళ్ల ,క్వారీల కోసం ఇష్టానుసారంగా డిటోనేటర్లతో బ్లాస్టింగ్ లు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి సంఘటనే మదనాపురం గ్రామ చివర్లో చోటుచేసుకున్నన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పేలుడు పదార్థాలపై నిషేధం



విధించిన అక్రమాల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఇక వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని మధనాపురం గ్రామ చివర్లో ఉన్న సర్వే నంబర్ 55,56,57 లో బుధవారం సాయంత్రం ఎలాంటి అనుమతి లేకుండా డిటోనేటర్లతో బ్లాస్టింగ్ కి పాల్పడుతున్నట్లు గ్రామస్తులు సలీమ్,మహేష్,ఆడెపు అశోక్,శంకర్, లింగం తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని బ్లాస్టింగ్ జరగకుండా ఆడ్డుకున్నారు. బ్లాస్టింగ్ సమీపంలో 500 వందల ఏళ్లనాటి పురాతన దేవాలయం ఉండటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పురాతన దేవాలయం కావడంతో బ్లాస్టింగ్ తో పగుళ్లు వచ్చే ముప్పు ఉన్నట్లు కూడా చెపుతున్నారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించినట్లు సమాచారం. ఇలా సంఘటన పునరావృతం కాకుండా చూడాలని అధికారులను గ్రామస్తులు కోరారు.



# రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి సాధించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు అసలైన నివాళి..! - బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

### మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి సీటు సాధించటమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు అసలైన నివాళి అని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. తొలి బహుజన విప్లవ వీరుడు,అణగారిన వర్గాల కోసం మొగల్ సామ్రాజ్యానికివ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న 316వ, వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలో బీసీ బాలుర వసతి గృహంలో గురువారం పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాలో సామాన్య గౌడ కులంలో జన్మించి 18వ శతాబ్దంలోనే కల్లు గీస్తే ఏమొస్తది కొడితే గోల్కొండ కోటను కొట్టాలి అనే నినాదంతో తన చుట్టూ ఉన్న బహుజన కులాలను కలుపుకొని మొగల్ సామ్రాజ్యంపై దండెత్తి మొగలాయి సామ్రాజ్యాన్ని ఆక్రమించిన పోరాటయోధుడు పాపన్న అని అన్నారు. బీసీ యువత పాపన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో60 శాతం జనాభా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి పదవి సాధిస్తేనే సర్దార్ సర్వాయి పాపన్న కి నిజమైన నివాళి అని అన్నారు. పాపన్న ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, రాజ్యాధికారం సాధించాలంటే కుట్రలకు బలి కావద్దని,అందరం ఏకతాటి మీద ఉంటేనే తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో అయినా రాజ్యాధికారం సాధించగలుగుతామని అందరం కలిసి గా పోరాటాలు చేసి బహుజన రాజ్యాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, శివ, సాయి చరణ్,నవీన్, జీవన్, మహేందర్,చరణ్, అజయ్, రాము,లక్ష్మణ్, రవీందర్,గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం జలాల రాకతో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



**ఆత్మకూర్ ఎం మార్చ్ 2 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండలంలోని రాయపల్లి బిక్కేరు వాగులోకి గోదావరి జలాల రాకతో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యం లో హర్షం వ్యక్తం చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం, జలాబి పాలాభిషేకం గంగమ్మ తల్లికి పూజలు చేపట్టి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు గోదావరి జలాల రాకతో గ్రామ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల మల్లేశం,మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశం,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల సంజీవ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల సిద్ధి రాములు, బెజ్జరబోయిన సత్య నారాయణ, పరకాల రాములు,యూత్ అధ్యక్షులు పరకాల నాగరాజు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు గజరాజు అనిల్, వార్డు సభ్యులు ఇంద్రాల అనసూయా-నర్సయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లాల మల్లారెడ్డి,వడ్డెబోయిన నాగమైసయ్య, కుమ్మరికుంట్ల మధు, మాజీ సర్పంచ్ సుమతీ-శ్రీనివాస్, కూరెళ్ళ చంద్రయ్యా, మల్యాల వెంకటయ్య చారి,మల్యాల శ్రీనివాస్ చారి, కూరెళ్ళ అంజనైలు,ఇంద్రాల ఎల్లయ్యా, జెట్ట సిద్దులు, దేవనబోయిన మధు, ఇంద్రాల గణేష్, కుమ్మరికుంట్ల పరశురాములు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## 27,వ వార్డు కౌన్సిలర్ బుర్హాన్

**భువనగిరి,ఏప్రిల్ 2**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని,27వ వార్డు లొ ప్రజా,పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ వార్డు కౌన్సిలర్ ఎండీ బుర్హాన్ పాల్గొని మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో,ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్ రెడ్డి నేత్రుత్వంలొ 27,వ వార్డు లొ పేద ప్రజలకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక రకాల సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.అదే విధంగా,వార్డు లొ ఉన్న ఇతర సమస్యలను పరిష్కారం చేయాలనీ వార్డు ప్రజలు కోరగా వెంటనే అన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి మరియు అధికారుల,దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు.ప్రభుత్వం ద్వారా ఎవరికైతే పథకాలు రాలేదో అవి కూడ మంజూరు చేస్తామని అన్నారు.అలాగే వార్డు లొ ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమం లొవార్డు ఆఫీసర్ ఫణింద్ర రహేమాన్, అజీజ్, ఆర్పీ రాజేశ్వరి సమీర్,అజహర్ ఆమెర్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే గ్రామసభల ఉద్దేశం

## గ్రామ సభలలో పాల్గొన్న తహసిల్దార్, ఎంపీడీవో

**తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):**

గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని తుంగతుర్తి తాసిహల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్ అన్నారు. ప్రజాపాలన- ప్రగతి నివేదికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సర్పంచ్ ల



ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో తహసిల్దార్ దయానందం పాల్గొనగా, మండల కేంద్రంలో ఎంపీడీవో శేష్ కుమార్ పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాల పై అధికారులు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.ఆయా గ్రామాల గ్రామసభలలో ఆరంభంలో రాష్ట్ర గీతం ఆలపించి సభలను ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం ఆయా గ్రామాల పంచాయతీల్లో ప్రభుత్వ అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి,



రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు ధీమా, రేషన్ కార్డులకు సన్న బియ్యం సరఫరా, అర్హులందరికీ రేషన్ రేషన్ కార్డులు పంపిణీ, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ తదితర సంక్షేమ పథకాల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతేకాక గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు ఉంటే సభలో తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హులైన వారుంటే దరఖాస్తులు చేసుకుంటే 99 రోజుల ప్రణాళికలో భాగంగా వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు.ఆయా గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషియనున్నట్లు తెలిపారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్న గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాల పురోగతి ని గ్రామ వార్డు స్థాయికి చేరుతున్నాయా లేదా కొత్తగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అధికారులు వివరించారు.ఈ గ్రామ సభల్లో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ, స్థానిక ఎస్సై క్రాంతి కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ కంట్లమయ్య , తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## గ్రామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను

**తుంగతుర్తి, ఏప్రిల్ 2,(ప్రజా జ్యోతి):**

మహిళా సాధికారతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, మహిళల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వంలో ఐదు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సర్పంచ్ దాసరి రేణుక శ్రీను అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ దాసరి రేణుక శ్రీను ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమానికి మహాలక్ష్మి



పథకాన్ని ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నారని తెలిపారు. సంక్షేమం కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్టు తెలిపారు. కష్టం చేస్తే డబ్బు లభిస్తుంది.. కానీ చదువు లేకపోతే ఎంత సంపాదించినా వ్యర్థమేనని అన్నారు. గ్రామంలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు నెలకొని ఉన్న గ్రామ పాలక వర్గానికి సూచిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సంక్షేమం కోసం పని చేస్తా

## మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్

## 1 వ వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్

**ఆలేరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

వార్డు సంక్షేమం పారిశుద్ధ్యం పై శ్రద్ధ తీసుకొని పనిచేసి చూపిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్,ఒకటో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రగతి ప్రణాళిక లో భాగంగా వారు హాజరై మాట్లాడుతూ వార్డులో ఉండే సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. మొదటి వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , ఏం ఎల్ ఎచ్ పి డాక్టర్ సరిత, ఆశ వర్కర్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి పాలనపై నరసింహారెడ్డి విమర్శలు

**గరిడేపల్లి,ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో భూకబ్జాలు,అవినీతి పెరిగి కాంగ్రెస్ పాలన దారి తప్పిందని బీఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రశ్నిస్తే కేసులు,నిరసన చేస్తే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ హామీలు అమలు కాలేదని,రైతులు,మహిళలు,ఉద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకమని,కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని పేర్కొన్నారు.అనంతరం గారకుంట తండాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.హుజూర్ నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కుటుంబానికి ధైర్యం



చెబుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు,సర్పంచులు బిఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 19వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభకు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరబాబు, ముంద్ర రామారావు, ధరావత్ హాజీనాయక్, పోటు రంగారావు, విద్యాసాగర్ రావు, యాదగిరి రావు, ఖాదర్, మౌలానా, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు ఎస్టీ హోదా ఇవ్వకపోతే ఉద్యమమే -- వడ్డెర కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి.. పీట్ల శ్రీధర్ గర్జన



**కోదాడ టౌన్, ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి):**

వడ్డెర కులస్తుల న్యాయమైన హక్కులను ఇకపై నిర్లక్ష్యం చేయడం సహించబోమని, తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్ ఘాటుగా డిమాండ్ చేశారు. గురువారం విజయవాడకు వెళ్తూ మార్గమధ్యలో కోదాడ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న వడ్డెర ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.దశాబ్దాలుగా వడ్డెర సమాజం అన్యాయానికి గురవుతోందని, అభివృద్ధి ఫలాలు అందని వర్గంగా మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.వడ్డెరల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రుణాలు, సబ్సిడీలు అందించాలి అన్నారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్య, ఉద్యోగాల్లో వడ్డెరలకు సముచిత అవకాశాలు కల్పించకపోతే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు. ఎస్టీ హోదా కల్పించడం ద్వారా మాత్రమే వడ్డెర యువతకు భవిష్యత్తు సురక్షితమవుతుందని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి తక్షణ నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే వడ్డెర సమాజం ఏకమై తీవ్ర స్థాయిలో పోరాటానికి దిగుతుందని పీట్ల శ్రీధర్ గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) : సర్దార్ సర్వాయి పాపన్న గొప్ప బహుజన వీరుడని గౌడ సంఘం అధ్యక్షుడు పందుల యాదగిరి గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన బహుమనీ సుల్తానులను ధైర్యంగా ఎదుర్కొని తరిమికొట్టాడని కొనియాడారు. గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు వీరమల్ల యాదయ్య గౌడ్, కంఠమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు పాలకూర యాదయ్య గౌడ్, వార్డు సభ్యుడు పట్నం బాలకృష్ణ గౌడ్, సంఘం నాయకులు పెద్దగోని విష్ణు, పాలకూర స్వామి, నీళ్ల యాదయ్య, నాతి సత్తయ్య, బొంగు ముఖేష్, బద్దం జంగయ్య, బాలగోని బాలరాజు, మోగుదాల ప్రదీప్, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**సర్వేలు గ్రామంలో..**

అదేవిధంగా సర్వేలు గ్రామంలో నూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా నిర్వహించారు. నా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు చిలకరాజు



చందన రాజు, ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు ఈసం శేఖర్ గోరేటి శివశంకర్ ఏఈఓ స్వప్నిక గౌడ సంఘం కార్యదర్శి భాస్కర ఈశ్వర్ గౌడ్, బాలగోని యాదయ్య గౌడ్, ఎల్లంకి సత్యనారాయణ గౌడ్, చర్ల మహేష్ గౌడ్, పబ్బతి ఆకాష్ గౌడ్, ఎల్లంకి సాయి గౌడ్, వరికుప్పల యాదగిరి, దొంతగోని మారయ్య పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**255 సర్వేనెంబర్ లో పోలీస్ బెటాలి యన్ ఏర్పాటు విరమించాలి**

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. మండలంలోని 31 గ్రామాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో అధికారులు గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామంలోని ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాలను ప్రజలతో కలిసి ప్రజాప్రతినిధులు అధికారులు నిర్వహించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చేనేత రుణమాఫీ మోడల్ చెక్కును చేనేత కార్మికులకు అందజేశారు. సిపిఐ నాయకుడు చిలువేరు అంజయ్య గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో కోరారు.

**పోలీస్ బెటాలియన్ ఏర్పాటును విరమించాలి**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సర్వే నెంబరు 255 లో ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన పోలీసు బెటాలియన్ ను విరమించుకోవాలని బాధిత రైతులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. తమ గత 70 ఏళ్లుగా ఈ భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్నాట్లుగా తెలిపారు. తమ భూమిలో బెటాలియన్ ఏర్పాటు చేయడం తగదన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మండల ప్రత్యేక అధికారి జయ, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి పూజ, విద్యుత్ ఏఈ దివ్య, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# కూరగాయల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం

**గరిడేపల్లి,ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):**




కూరగాయల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ఌ హెడ్ ఇంచార్జ్ డి.నరేష్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికె లో కూరగాయల సాగులో ఆధునిక సాంకేతికతలతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూరగాయల సాగులో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, నర్సరీ నిర్వహణ,సమగ్ర పోషక ఌ నీటి నిర్వహణ,అలాగే కీటక- వ్యాధి నియంత్రణ (ఖ్రావీ) పద్ధతులపై అవగాహన నిర్వహించామని తెలిపారు. అదనంగా,పంట కోత తర్వాత జాగ్రత్తలు,గ్రేడింగ్,సార్టింగ్,ప్యాకింగ్,నిల్వ విధానాలు మరియు మార్కెటింగ్ వ్యూహాలపై కూడా రైతులకు మార్గదర్శకాలు చేశామన్నారు.రైతులు పండించిన కూరగాయలను సురక్షితంగా నిల్వ చేసి,సులభంగా రవాణా చేయడానికి ప్లాస్టిక్ క్రేట్స్ పంపిణీ చేయడం ప్రారంభం అయ్యిందని, నిపుణులు,ఈ క్రేట్స్ ఉపయోగించ డం ద్వారా పంట నాణ్యత రక్షించబడతుందని,మార్కెట్‌లో మంచి ధరలు పొందే అవకాశం ఉందన్నారు.జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం మరియు ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా దిగుబడి,ఆదాయాన్ని పెంచవచ్చని తెలిపారు.కేవీకే ద్వారా భవిష్యత్తులో యాక్షన్ ప్లాన్ మేరకు శిక్షణ,ఫీల్డ్, డెమోన్స్ట్రేషన్లు,మరియు సాంకేతిక సేవలు అందిస్తామని చెప్పారు.ఉద్యాన శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ సరైన కోత,శుభ్రపరచడం,గ్రేడింగ్, తగిన ప్యాకింగ్ ఉపయోగం ద్వారా కూరగాయల నష్టాలు గణనీయం గా తగ్గించవచ్చని,రవాణా సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా నాణ్యత కాపాడి,రైతులకు అధిక లాభాలు లభిస్తాయని సూచించారు. అదనంగా పంటలపై వచ్చే ప్రధాన కీటకాలు,వ్యాధుల నివారణ పద్ధతులపై కూడా అవగాహన కల్పించినట్లు తెలిపారు.15 మంది రైతులు శిక్షణలో పొందిన జ్ఞానాన్ని తమ పొలాల్లో అన్వయించి,అధిక దిగుబడులు మరియు ఆదాయం సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కృషి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎ.కిరణ్,సిబ్బంది ఉపేందర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# చాడలో ప్రజాపాలన-- ప్రగతి నివేదికలో భాగంగా మెగా వైద్య శిబిరం



**ఆలేరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో ప్రజాపాలన--ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీడీ, టిబి స్క్రీనింగ్ వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎన్‌టీఈపీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ గ్రామాన్ని సందర్శించి శిబిర నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయనపిలుపునిచ్చారు.గ్రామసభ నిర్వహణ అనంతరం పిహెచ్‌సీ వైద్యాధికారి డా. కట్టా విజయ్, డా. హారిక సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెల్లిమెల్లి భువనేశ్వర్, వార్డు సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి మరియు రక్తపరీక్షలు నిర్వహించి మొత్తం 130 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలని వైద్యాధికారి డా. విజయ్, సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, సైదులు, నటిష్, జ్యోతి, సుభాషిని, అరుణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆశా కార్యకర్తలు రమ, మంజు, జానమ్మ, గౌతమి, గ్రామ అధికారులు, నాయకులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ కోటి యాభై లక్షలు

## ఆలేరు మున్సిపల్ చైర్మన్

## బాలమణి భాస్కర్

**ఆలేరు ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం కి చేనేత రుణమాఫీ 150 మందికి కోటి 50 లక్షలు నేతన్న భరోసా 460 మందికి 13 లక్షలు 80000 జమ చేసి చెక్కు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మాజి సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మురళి, జైనుద్దీన్ ,రాజశేఖర్ ,ముదిగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ కోలాట కళాకారులకు గుర్తింపు కార్డులు ..చెక్క వెంకటేష్



**ఆలేరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి**

ఆలేరు మండలంలో తెలంగాణ ప్రజానాట్య మండ ఆధ్వర్యంలో కోలాట కళాకారుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశం దుప్పెల్లి సరిత అధ్యక్షతన జరిగింది.సమావేశానికి హాజరైన తెలంగాణ ప్రజానాట్య మండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, అర్హులైన కోలాట కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆప్షన్‌ను విడుదల చేసిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద కళాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే, కోలాట వంటి జానపద కళలను కాపాడేందుకు ప్రభుత్వం గుర్తింపు కార్డులతో పాటు ఆర్థిక సాయం, పింఛన్, బీమా వంటి పథకాలను విస్తృతంగా అమలు చేసి పేద కళాకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ కోలాట బృందం సభ్యులు భాగ్యమ్మ, మణెమ్మ, దుప్పెల్లి సరిత, రేణుక, రావణరసమ్మ, కృష్ణమ్మ, శ్రావణి, లక్ష్మి, రాజమణి, వీరమణి, వసంత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక.!**

**- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం**

**- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,ఏప్రిల్2(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 ప్లాన్ లో భాగంగా గురువారం హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులలో సభలను దిగ్విజయంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం తో ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు వివరించారు. వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన సభలను నిర్వహించి ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వార్డు అధికారులు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఏడవ వార్డు సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. పేదలకు భద్రత కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్లు మహిళా సాధికారత వంటి సంక్షేమ పథకాలను అర్హులకు చేరేందుకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు.వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇళు లబ్ధి పొందిన వారి వివరాలు అలాగే అనుముల గ్రామాన్ని సోలార్ గ్రూప్ టాప్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన విషయాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,కుందూరు వెంకటరెడ్డి,కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్,చేరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్ బాబు,ఎడవల్లి మేరీ రంజిత్ మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి బర్రె పూజిత జహంగీర్

భువనగిరి,ఫిబ్రవరి 2

(ప్రజాజ్యోతతి )ప్రజల చెంతకే ప్రజా పాలన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అభివృద్ధి,సంక్షేమ పథకాలే ముఖ్య లక్ష్యం,కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్,ప్రజల చెంతకే పాలనను చేర్చేందుకు వార్డులలో అభివృద్ధి సంక్షేమ,పథకాలే ముఖ్య ఉద్దేశంగా వార్డు సభలు ఏర్పాటు చేశామని 23వ,వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత– జహంగీర్ అన్నారు.గురువారం భువనగిరి పట్టణంలోని 23 వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ వార్డ్ సభకు అధ్యక్షత వహించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 23వ వార్డు అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్నారని అన్నారు.




# ఆలేరులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




ఆలేరు ఏప్రిల్ 2 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు ఆలేరులో 12 వార్డుల్లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ హాజరై మాట్లాడుతూ వార్డుల్లో సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారూ. అంతకుముందు రాష్ట్ర గీతం పాడారు, సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వై సు చైర్మన్ అంగడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు మేనేజర్ జగన్మోహన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని ప్రజా సమస్యలు పరిష్కరణ మార్గాలే గ్రామ సభలు..ఎమ్మార్వో హిమబిందు



అనంతగిరి ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో గురువారం గ్రామసభను నిర్వహించారు.ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల భూపాల్ రెడ్డి సభకు అధ్యక్షత వహించగా, ప్రత్యేక అధికారిగా ఎమ్మార్వో హిమబిందు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధికై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి గ్రామ పరిధిలోని ప్రభుత్వ అధికారులు ఆయా శాఖల విధులలో తలెత్తినటువంటి సమస్యలను త్వరతగతిన పూర్తి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఈ మేరకు గ్రామంలో పలు సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని వారు గ్రామ సర్పంచ్ కు సూచించారు. అనంతరం సర్పంచ్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో జరిగిన అమలులో చనుపల్లి గ్రామంలో అర్హుల వివరాలు వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్ విషయమై దరఖాస్తు చేసుకునే వారు చేయవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలో త్వరలో ఉచిత విద్యార్థి కిట్లులను అందజేయబోతున్నట్లు కూడా వారు తెలిపారు. విద్యా, వైద్య, ఆరోగ్య, విద్యుత్ కు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేయడంలో విశ్రమించేది లేదని ఘంటాపదంగా చెప్పారు. కళ్యాణ లక్ష్మి, రైతు బీమా, నూతన రేషన్ కార్డులు, వివరాలు గ్రామ సభలో ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిది సర్దార్ సర్వాయి పాపన్న

గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు

గరిడేపల్లి,ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):

నవాబుల కోటలు కొల్లగొట్టిన పేదల పెన్నిది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలంగాణ గౌడ సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ కొనియాడారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాల్లో మహారాజ్ పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నాటి కాలంలో దొరల అహంకారం,పెద్దమార్గుల అరాచకత్వం,మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సామాన్యులను ఏకీకృతం చేసి పోరాటం చేసిన ధీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు.బహుజనుల హక్కుల కోసం ఆయన చేసిన సాహసోపేతమైన పోరాటాన్ని ఎప్పటికీ మరవలేవని అన్నారు.మండల అధ్యక్షులు పోలంపల్లి ఆనంద్ బాబు గౌడ్ మాట్లాడుతూ,పాపన్న గౌడ్ ఒక వ్యక్తి మాత్రమే కాదు,ఒక గొప్ప శక్తి అని అభివర్ణించారు.కేవలం 12 మంది తోడ్పాటుదారులతో తన పోరాటాన్ని ప్రారంభించి,12 వేల మంది సైన్యాన్ని రూపొందించిన ఆయన ధైర్యం,సాహసం నేటి తరానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.గౌడ కుటుంబంలో అటువంటి వీరుడు జన్మించడం మనందరి అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాదం గౌడ్,మాజీ సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య యాదవ్,మండల నాయకులు బొల్లెపల్లి శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ పురుషోత్తం, దేవాలయ చైర్మన్ గుడుపురి గోపయ్య, జిల్లా నాయకులు నర్సింగ్ అంజయ్య, చామకూరి అంజి గౌడ్,మహేష్,అనంతు ఉమేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత పారాక్వాట్ డై క్లోరైడ్( గడ్డిమందు ) విక్రయిస్తే కఠిన చర్యలు - ఏవో సైదా నాయక్

మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):

రాష్ట్ర ప్రభుత్వం గడ్డి మందు( పారాక్వాట్ డైక్లోరైడ్ 24 ఎస్ ఎల్ ) ను నిషేధిస్తూ జీవో విడుదల చేసిన నేపథ్యంలో ఎవరైనా వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు పురుగుమందుల విక్రయ దుకాణాలను తనిఖీ చేశారు. సీతారామాంజనేయ మార్కెటింగ్ కంపెనీలో 20 లీటర్ల గడ్డి మందు నిల్వలు ఉన్నట్లు గుర్తించి యజమానులకు స్టాప్ సేల్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం రైతుమిత్ర సీడ్స్, సిద్ధి వినాయక ఫర్టిలైజర్స్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ శ్రీనివాస ఆగ్రో కెమికల్స్, శ్రీనివాస సీడ్స్ దుకాణాలపై తనిఖీలు చేపట్టి పురుగుమందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. తనిఖీలలో వెలుగు చూసిన అంశాలను నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధించబడిన గడ్డి మందు( పారాక్వాట్ డైక్లోరైడ్ ) ను కొనుగోలు చేయరాదని, వినియోగించరాదని కోరారు. ఆదేశాలను లెక్కచేయకుండా ఎవరైనా అమ్మకాలు జరిపిన కొనుగోలు చేసిన సంబంధిత డీలర్ పై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.





# ప్రజల ముంగిటకే ప్రజా పాలన

## నందికొండ 12 వార్డుల్లో ప్రజా పాలన సదస్సులు

## ప్రజల నుంచి ప్రధానంగా కోతులు,కుక్కలు నిర్మూలనకై వినతులు

## పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తాం

## ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పథకాలను అర్హులకు అందిస్తాం

## మున్సిపల్ చైర్‌పర్సన్,కమిషనర్

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,చైర్పర్సన్ మానస స్వర్ణ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ, ఆధ్వర్యంలో గురువారం మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ప్రభుత్వపథకాలపై,అవగాహన సదస్సులను నిర్వహించారు.ఈ అవగాహన సదస్సులో ప్రజలు 12 వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యలు,డ్రైనేజీ వ్యవస్థ,కోతులు వీధి కుక్కల సంచారం మితిమీరిపోయిందని ,ప్రాణభయంతో గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కొత్త వైట్ రేషన్ కార్డులు,వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్ల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కోరారు.ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,చైర్ పర్సన్ స్వర్ణ మానస మాట్లాడుతూ స్థానిక సమస్యలను తక్షణమే సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ






ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలుతీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస,కమిషనర్ అశోక్ రెడ్డి,వివిధ వార్డుల కౌన్సిలర్లు,వార్డు అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ పబ్బత్ రెడ్డి వెంకటరెడ్డికి మాతృవియోగం



**నార్కట్ పల్లి, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి):**

మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకటరెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, వెంకట నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అందించె సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం, చేసుకోవాలి

## రెడ్డి నాయక్ తండా ఉప సర్పంచ్ ధరావత్ వెంకటేష్

**భువనగిరి,రూరల్ ఫిబ్రవరి 2**

(ప్రజాజ్యోతి)భువనగిరి,మండలం రెడ్డి నాయక్,తండా లొ గ్రామ సభను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ,సభలో ఉప సర్పంచ్ ధరావత్ వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.భువనగిరి



నియోజకవర్గం భువనగిరి మండల,ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.అదే విధంగా గ్రామ పంచాయితీ లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న,తమ దుష్టికి తేవాలని వాటిని వేటనే పరిష్కారం చేస్తామని సభ సాక్షిగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ భూక్యా సునీత,ఎంపిడిఓ పంచాయతీ కార్యదర్శి, విద్యుత్ శాఖ అధికారి.వార్డు మెంబర్ లు భూక్యా జ్యోతి భూక్యా శ్రీను, కుంసోత్ నీలమ్మ,భూక్యా పద్మ,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ జలగం సోమయ్యకు అంతిమ వీడ్కోలు

**మునగాల ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

నేలమర్రి తాజ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య కమ్యూనిస్టుగా,ఎర్రజెండా పేదలకు అండా అని నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు జీవించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు గురువారం నేలమర్రి గ్రామ మాజీ సర్పంచ్ జలగం సోమయ్య అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ జలగం సోమయ్య అలియాస్ సుందరయ్యగా పిలువబడిన సోమయ్య నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా నాయకత్వాన్ని వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపు కొరకు రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, గీసే వాడి కి చెట్టు కావాలని దున్నేవానికి భూమి కావాలని పేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాల్లో ముందుండి పోరాడిన వ్యక్తి, సప్పంద వర్గాల హక్కుల కొరకు ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగిన ప్రతి ఉద్యమంలో సోమయ్య తనకంటూ ఒక ప్రత్యేకత ఉందన్నారు.



2018 సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా గెలుపొంది ఊరు అభివృద్ధి కొరకు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా నీతి నిజాయితీగా నిలిచారని అన్నారు కడవరకు కమ్యూనిస్టుగా పేదల పక్షాన నికరంగా నిలబడిన కామ్రేడ్ అని అన్నారు వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వేల్పుల వెంకన్న, చిరప్పంగి నరసయ్య, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, శాఖ కార్యదర్శులు బట్టిపెల్లి సుందరయ్య,కొంపెల్లి కోటయ్య, బచ్చలకూర సుధాకర్, జలగం జీడయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర మంగమ్మ, అంతిమయాత్రలు పాల్గొన్నారు



# ప్రజా పాలనకు గ్రామసభలే బలం

## మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష

మునగాల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):- మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో విలాస కవి వసుంధర ఆధ్వర్యంలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం ఈ గ్రామసభ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ సీఈవో శిరీష గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి అంశాలపై చర్చ జరిగింది. సంబంధిత అధికారులు ఈ సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# తోపుడు బండ్ల సంఘం అధ్యక్షుడుగా అన్వరుద్దీన్

హాలియా,ఏప్రిల్2(ప్రజా జ్యోతి)



హాలియా పట్టణ తోపుడు బండ్ల సంఘం నూతన అధ్యక్షుడుగా షేక్ అన్వరుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం హాలియా పట్టణంలో తోపుడు బండ్ల సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ అన్వరుద్దీన్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్, ఉపాధ్యక్షుడు కాశమ్మ,కార్యదర్శి ముస్తఫా,సహాయ కార్యదర్శి శివ లీల కార్యవర్గ సభ్యులు లక్ష్మమ్మ మల్లేశ్వరి గోవిందమ్మ జాఫర్ సతీష్ సాయి అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఎన్నికైన అన్వరుద్దీన్ మాట్లాడుతూ తోపుడుబండ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో చెన్ను కృష్ణ,చాంద్ పాషా, యూసుఫ్,మైనుద్దీన్,సైదా తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విజయ యాత్ర

కోదాడ టౌన్,ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో 'వీర హనుమాన్ విజయ యాత్ర' శోభాయమానంగా జరిగింది. శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ యాత్రను మున్సిపల్ చైర్పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు.హనుమంతుని ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, బందారు కవితా



రెడ్డి, యాద నవీన్, రచ్చ సతీష్, లక్ష్మి, వెంకటేశ్వరరావు,భూమా గణేష్, కనగాల వెంకటరామయ్య,బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.



# చింతపల్లి మండలంలో గ్రామసభలు

చింతపల్లి ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్ల పాలనలో అమలు చేసిన పథకాలను కరపత్రాలలో ముద్రించి గ్రామ సభలకు హాజరైన ప్రజలకు అందజేసి వివరించారు.గత రెండేళ్లుగా స్థానిక పాలకవర్గం లేకపోవడంతో గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి తెలిసిందే.అయితే నూతన సర్పంచులు మాత్రం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని చెపుతున్నారు.ఈ ప్రజల సహకారం అటు ప్రభుత్వం సహాయక నిధులు మంజూరు చేస్తే పల్లెలను పట్టుకొమ్మల్లా మారుస్తామని సర్పంచులు అన్నారు ఈ




కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి,ఎంపీడీఓ సుజాత,వివిధ శాఖల అధికారులు,పంచ6కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో గ్రామసభల సందడి

చింతలపాలెం, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చింతలపాలెం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సమస్యలపై చర్చించారు. మండల కేంద్రంలోని గ్రామసభకు సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి అధ్యక్షత వహించగా, తహశీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుడిమల్కాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో వి.వి. రామచంద్రరావు, సర్పంచ్ పోల్నెడి నరసమ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సర్పంచులు భూక్యా రవి, చెన్నకేశి వెంకయ్య, మాలావత్ శారదా సామ్య నాయక్, ఉప సర్పంచులు మేడిశెట్టి నరసింహారావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, వీరబాబు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# శాంతినికేతన్ పాఠశాలలో "బాల ఆంజనేయ వేషధారణలు"

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో శాంతినికేతన్ పాఠశాల, క్రీడో ప్లే స్కూల్ విద్యార్థులు బాల ఆంజనేయస్వామి వేషధారణలో ర్యాలీ నిర్వహించి ఆకట్టుకున్నారు. కోలాటాలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొయ్యడ రజిని శ్రీనివాస్



విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి క్రమశిక్షణతో పాటు విద్యార్థుల సృజనాత్మకత అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుధా, కే లలిత, రవళి, సంధ్య, శారద, నవనీత, దివ్య, జ్యోతి, కేత రమ్య, అనూష, మాధవి, ఆఫ్రిన్, సౌమ్య, దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి

### భావితరాలకు అందించాలి: మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్.



**మునుగోడు, ఏప్రిల్,02, (ప్రజా జ్యోతి)**

బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోదుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహాగౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వసాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకూరి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, సురిగి చలపతి గౌడ్, గురిజ రామచంద్రం, ఐతగోని లాల్ బహుదూర్, గుంటోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాస్ గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, సురిగి నరసింహ గౌడ్, పంతంగి స్వామి గౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, బొడ్డు చంద్రమౌళి, అనంత శ్రీనివాస్, సోమగొని రమేష్ గౌడ్, నేలపట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం లో చలివేంద్రం ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణ లో చిలివేరు పాల అంజయ్య ఏర్పాటు చలివేంద్రం కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,



వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ , సప్పావత్ రఘు, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, నీళ్ల అనిత శంకర్, పందుల యాదగిరి గౌడ్, మహమ్మద్ అలీమా యూసఫ్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల కృష్ణ, చిలుకూరి శ్రీను, ఉప్పల నాగరాజు, బద్దుల మురళి, మారగోని శంకర్, విగ్నేష్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమే... బీసీ గురుకులంలో విద్యార్థినులను హింసించారు..!

### మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ కమిటీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న దామరచర్ల బీసీ బాలికల గురుకులం లో విద్యార్థినులను మోకాళ్లపై కూర్చోపెట్టి హింసించిన విషయం నిజమేనని మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ వెల్లడించారు. ఈ విషయంపై ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంతో నిజా నిజాలను తేల్చేందుకు గురువారం మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురుకులంలో విచారణ జరిపారు. సాయంత్రం భోజనాల అనంతరం మిగిలిన చికెన్ బిర్యానీ తినేందుకు కొంతమంది విద్యార్థినీలు ప్రయత్నం చేయడంతో వారిని గుర్తించేందుకు కెర్ టేకర్ గా ఉన్న ఉపాధ్యాయురాలు 8, 9 తరగతుల విద్యార్థినులను మోకాళ్ళపై కూర్చోబెట్టి శిక్షించినట్లు విచారణలో తేలింది అన్నారు. వంటగది అపరిశుభ్రంగా ఉందని, దుర్గంధం వెదజల్లుతూ ఉందని ఆయన తెలిపారు. పాఠశాలలో 395 మంది విద్యార్థినులకు సరిపడా వంట సిబ్బంది లేకపోవడం గుర్తించినట్లు తెలిపారు. గతంలో కూడా గురుకుల పాఠశాలలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ ఎంక్వయిరీ కూడా జరిగిందని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పరిస్థితులు అద్వాన్నంగా ఉన్నాయని పిల్లలకు సరైన ఆహారం ఉండటం లేదని తెలిపారు. ఈ విషయంపై మానవహక్కుల వేదిక ద్వారా ఎన్నోసార్లు కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు తెరిచి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు శుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన ఆహారం



అందించాలని, నాణ్యమైన చదువులు చెప్పి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఇలాంటి పొరపాటు జరగకుండా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చింతమల్ల గురూజీ, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, సహాయ కార్యదర్శులు మహమ్మద్ జరీనా, గడ్డం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బాలికల గురుకుల సంఘటనపై... రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత విచారణ

### పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనఖీ

మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ శివారులోని దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో అన్నం అడిగి నందుకు విద్యార్థినిలను మోకాళ్ళ పై కూర్చోబెట్టి హింసించారని ప్రిన్సిపాల్ పై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు గోగుల హరిత గురువారం ఆకస్మిక విచారణ జరిపారు. గురుకులంలో విద్యార్థులను ప్రశ్నించి సంఘటనపై నిజా నిజాలను రాబట్టారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మంచిగా చూసుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మెనూ అమలు చేయాలని, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో రాష్ట్ర కమిషన్కు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ముందుగా దామరచర్ల మండలం వాడపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం మెను పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మిర్యాలగూడపట్టణంలోని ఈదులగూడ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో డిజిటల్ బోధనను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం ఎలాఉందని అడగగా బాగుందన్నారు. కౌన్సిలర్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయులు లాలునాయక్ కృషి





చేస్తున్నారని ప్రజా విరాళాలతో తాగునీటి సౌకర్యం కల్పించారని తెలిపారు . కాగా బిజెవైఎం నాయకుడు నేరెళ్ల అజయ్ పాఠశాలకు వచ్చిన సరుకులు పిల్లలతో మొయించారని కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేయగా, ఇలాంటి సంఘటనలు జరగకూడదని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ చింతా కృష్ణ, దామరచర్ల ఐసిడిఎస్ పిఓ ఎన్. చంద్రకళ, ఎంఇఓ డి. ధర్మానాయక్ లు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలి

## పాపన్న గౌడ్ పోరాట చరిత్ర మరవలేనిది

## సర్వాయి పాపన్న నేటి యువతరానికి ఆదర్శం

## తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)**

:బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో దళిత బహుజనులు రాజా అధికారం కోసం ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ 317 వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో రత్నాపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలా లేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.మొగల్ చక్రవర్తుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం హర్ష నియమన్నారు. 12 మందితో ఏర్పాటైన పాపన్న గౌడ్ సైన్యం 12,000 మంది సైన్యాన్ని తయారుచేసి బహుజన రాజ్యాన్ని నెలకొల్పిన చరిత్ర ఆయనకే దక్కిందన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి ప్రతీక అన్నారు.పాపన్న గౌడ్ చరిత్రను ప్రతి ఒక్క బహుజన బిడ్డ తెలుసుకొని భవిష్యత్ తరాలకు అందించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను ప్రభుత్వాలు పాఠ్య పుస్తకాలలో ముద్రించాలని కోరారు.తెలంగాణ ప్రాంతాలలోనీ అన్ని 33 జిల్లా కేంద్రాలలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పడంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పుట్టిన జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలి పేర్కొన్నారు.ముఖ్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలంలో ఉద్యానవనం కూడా నిర్మించాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కోశాధికారి పాల సైదులు రాష్ట్ర సహాయ కార్యదర్శి బుడిగ నవీన్,సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలదరుడు దేవత్ కిషనాయక్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, అయితే గాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు మాది రెడ్డి గోపాల్ రెడ్డి, బానోతు జానీ నాయక్,కొత్తపల్లి వెంకన్న, పట్టేటి కిరణ్ ,శ్రీనివాస్ రెడ్డి ,రాపర్తి జానయ్య,శ్యామ్ సారగండ్ల, కోటేషూ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారానికి సుగమం

నాంపల్లి,ఏప్రిల్,02(ప్రజా జ్యోతి): ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం మండలంలో 32 గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా మండల ఎంపీడీవో రామకృష్ణ శర్మ గ్రామ సభ ఏర్పాటుకు ముందుగా మాట్లాడారు. తెలంగాణ రైతు 2047 విజన్ తో ఆర్థికంగా అన్ని రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.99 రోజులు కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు,నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒకటిగా నిలిచి దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి అని గ్రామసభలో వెల్లడించారు. తెలంగాణ గేయం జయ జయహే తెలంగాణ గేయం అనంతరం గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి హాజరై మాట్లాడారు. గ్రామసభలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను వివరించి, అవగాహన కల్పించారు. హరుహులైన ప్రతి ఒక్కరు ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలి. నాంపల్లి పట్టణ సర్పంచ్ మాట్లాడుతూ నాంపల్లిలో బస్టాండ్, డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి లేక ప్రయాణికులు, విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే



టాయిలెట్స్ ఆర్ అండ్ బి రోడ్డు కొన్ని సమస్యలు ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. మండలంలో 32 గ్రామపంచాయతీలో చేపట్టిన గ్రామ సభలో మౌలిక సదుపాయాలు వేసవిలో త్రాగునీరు, విద్యుత్, రహదారులు, యువత ఉపాధి అంశాలపై వెల్లడించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజల సహకారంతో సమస్యలు పరిష్కరించుకొని గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి తోడ్పడతామని తెలిపారు. వీటి ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కోదాడ మండల అధ్యక్షుడిగా కోళ్ళూరి వెంకటేశ్వర్లు

## ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీ

## నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్

## ఉద్యమకారులకు ఉచిత ప్రయాణం, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్

**కోదాడ రూరల్, ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి)**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా కోదాడ మండల అధ్యక్షులుగా కోళ్ళూరి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా కోదాడలో నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ పాల్గొని, కోళ్ళూరి వెంకటేశ్వర్లుకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ,ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తులకు పదవులు దక్కడం శుభపరిణామమని, మండల స్థాయిలో ఫోరం బలోపేతానికి వెంకటేశ్వర్లు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.?అనంతరం నూతన అధ్యక్షులు కోళ్ళూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యమకారుల సమస్యలపై గళమెత్తుతూ,తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను ఏ విధంగా అయితే గౌరవించి గుర్తిస్తున్నారో, అదే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను కూడా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఉద్యమకారులందరికీ వెంటనే అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఆ కార్డుల ద్వారా రైలు మరియు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

?అంతేకాకుండా, సొంత ఇల్లు లేని ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, ఆ స్థలంలో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. వయసు పైబడిన ఉద్యమకారులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, వారిని ఆదుకోవడానికి తక్షణమే పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం కోదాడ మండల పరిధిలో అందరినీ ఏకం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఏనుగుల ఎల్లేశ్వరరావు, బాలెబోయిన ఏడుకొండలు, హసన్ అలీ, కొత్త శ్రీనివాసరావు, జిల్లా బాస్ బాబు, బట్టు నాగయ్య, బానోత్ ముని, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు తదితరులు పాల్గొని వెంకటేశ్వర్లుకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.



# త్రిపుర రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం..

నల్గొండ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం నల్లగొండకు చేరుకున్న ఆయనకు స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహం వద్ద ఘన స్వాగతం లభించింది. అతిథి గృహానికి చేరుకున్న గవర్నర్‌కు రాష్ట్ర రోడ్డు, భవనాలు,





సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డిలు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌ను కలిసిన వారిలో నల్లగొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. కొద్దిసేపు అతిథి గృహంలో విశ్రాంతి తీసుకున్న అనంతరం గవర్నర్ తన ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లారు. గవర్నర్ పర్యటన దృష్ట్యా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



# యుద్ధం ఆపాలంటూ 4న శాంతి ర్యాలీ విజయవంతానికి కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ , ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):

యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ ఈ నెల 4న ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలతో మిర్యాలగూడలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని రాజకీయ పార్టీలు,ప్రజాస్వామ్యవాదులు, శాంతి కాముకులు విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఇందుకు ప్రచురించిన కరపత్రాలను గురువారం సాయంత్రం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మూడు దేశాలే కాక యావత్ ప్రపంచం ఆర్థిక, ఇందన సంక్షోభంఎదుర్కొంటున్నదన్నరు. దీన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ గొంతు విప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కన్వీనర్ బీసం రామయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, సామాజిక సేవకులు డాక్టర్ జె.రాజు, కిరణ్మయి, ఉదయ, సిపిఎం నాయకులు రవినాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, బిఆర్ఎస్



నాయకులు ఎండి.షోయబ్, జమతే అవామ్ ఎం.ఎ.సమిఖాద్రి, కస్తూరి ప్రభాకర్, జెవివి జిల్లా నాయకులు కందుకూరు సుదర్శన్, టీజెఎస్ నాయకులు జి.నాగేశ్వర్రావు, డిఎస్పి నేత తరి ఎల్లయ్య, బంజారా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఎం.దశరథనాయక్, బిసి నాయకులు చేగొండి మురళీయాదవ్, బాలస్వామి, ఎఐ ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారుక్, చేగొండి మురళి యాదవ్, ఎమ్మార్పిఎస్ మచ్చ ఏడుకొండలు, ఎండి ఖుర్బాన్ అలీ, కౌన్సిలర్ ఎండి.ఫారుక్, ఎం.ఎ.ఖాదర్, పాల్గొన్నారు.

# ప్రతి క్షణం ఆరోగ్యమే అస్తి..



## సంపద ఎంతైనా, ఆరోగ్యం లేకపోతే వ్యర్థమే...

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):

నేటి ఉరుకుల పరుగుల ప్రపంచంలో మనిషి జీవితం ఒక నిరంతర పరిగెత్తుగా మారిపోయింది. ఉదయం కళ్లుతెరిచిన నాటి నుంచి రాత్రి పడుకునే వరకూ పని, బాధ్యతలు, లక్ష్యాలు, ఇవి అన్నీ మనసును, శరీరాన్ని నలిపేస్తూ ఉంటాయి. ఈ పరుగులో మనిషి మరచిపోతున్నది ఒకటే... తన ఆరోగ్యం. ఆరోగ్యం ఉన్నప్పుడు దాని విలువ ఎవరికీ పూర్తిగా అర్థం కాదు. సమయానికి తినకపోయినా, నిద్రపోకపోయినా, శరీరం ఇచ్చే చిన్న చిన్న హెచ్చరికలను పట్టించుకోకుండా ముందుకు సాగిపోతుంటాం. “ఇప్పుడే కష్టపడాలి, తర్వాత చూసుకుంటాం” అని మనమే మనల్ని మోసం చేసుకుంటాం. కానీ ఒకరోజు శరీరం ఆగిపోతుంది... అలసిపోతుంది... ఇక ముందుకు నడవలేనని చెబుతుంది. ఆ క్షణం ఎంతో బాధాకరం. చేతిలో సంపాదించిన డబ్బు ఉంటుంది, సొమ్ము ఉంటుంది, సౌకర్యాలు ఉంటాయి... కానీ శరీరం సహకరించదు. అప్పుడే మనసులో ఒక ఖాళీ పెరుగుతుంది---“ఇంతకాలం నేను ఏమి కోల్పోయాను?” అనే ప్రశ్న బాధగా మారుతుంది. ఆరోగ్యం కోసం ఎంత ఖర్చు చేసినా, ఎంత ప్రయత్నించినా, గతంలో చేసిన నిర్లక్ష్యాన్ని పూర్తిగా సరిచేయడం చాలా కష్టం. కొన్నిసార్లు అసాధ్యం కూడా.

ఆరోగ్యం అనేది కొనుక్కోలేని సంపద. అది మన జీవితం నడిపించే శక్తి. అది కోల్పోతే జీవితం నిస్సారంగా మారుతుంది. అందుకే మనం ఆగాలి... ఒక్క క్షణం ఆలోచించాలి... మన శరీరం, మన మనసు ఏమి కోరుకుంటున్నాయో వినాలి. సమయానికి ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన నిద్రపోవడం, మనసుకు ప్రశాంతత కలిగించే పనులకు సమయం కేటాయించడం---ఇవి చిన్న విషయాల్లా కనిపించినా జీవితం మొత్తాన్ని మార్చగల శక్తి కలిగివుంటాయి.

చివరికి మనతో పాటు నిలిచేది సంపద కాదు... ఆరోగ్యం మాత్రమే. కాబట్టి మనం సంపాదించే ముందు మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. ఎందుకంటే ఆరోగ్యం ఉన్నప్పుడు జీవితం ఉంటుంది... జీవితం ఉన్నప్పుడు మాత్రమే మన కలలు నిజమవుతాయి. ఆలోచించండి.

# ఘనంగా లయన్స్ క్లబ్ 52వ చార్టర్ నైట్ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో లయన్స్ క్లబ్ 52వ చార్టర్ నైట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా లయన్స్ క్లబ్ స్థాపన, లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు.గత ఏడాదిలో నిర్వహించిన సేవా కార్యక్రమాలను సమీక్షించారు.ఈ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులను,క్లబ్ అభివృద్ధికి, సమాజ సేవకు కృషి చేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని అన్నారు.ఈ వేడుకల్లో జీఎస్టీ కోఆర్డినేటర్ తీగల మోహన్ రావు,ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కెవి



ప్రసాద్,సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సతీష్ కుమార్,డిసిఎస్ చిలుకూరి రామకృష్ణ, డిసిటి గట్టుపల్లి అశోక్ రెడ్డి, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపురి వెంకటేశ్వరరావు,లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ దోసపాటి గోపాల్,రీజియన్ చైర్ పర్సన్ సంతోష్ కొండ, జోన్ చైర్ పర్సన్లు లక్ష్మారెడ్డి కొండపల్లి, తన్నీరు ప్రమీల, రీజియన్ సెక్రెటరీ బెజగం ఫణి కుమార్, లయన్స్ క్లబ్ ఆప్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్, కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాసులు

## - దేవలమ్మ నాగారంలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

**చౌటుప్పల్, మార్చి 2 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా కృషి చేస్తున్నట్లు దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం దేవలమ్మ నాగారం గ్రామ పంచాయతీ ఆవరణలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99



రోజుల కార్యక్రమంలో భాగంగా ఆమె అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కుటుంబ జీవనోపాధి పథకాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు పథకాలపై విపులంగా అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సభలో గ్రామస్తులు ప్రస్తావించిన పలు సమస్యలపై సర్పంచ్ స్పందిస్తూ, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ ,అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్**

**నల్గొండ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ఈనెల 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి , అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 5 న ఉదయం 9 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , నల్గొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, అలాగే ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులుచే పూలమాలలు వేసే కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం ఎన్‌జీ కళాశాల ఎదుట సమావేశం ఏర్పాటు చేయబడుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.



# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## పలు మిల్లుల వద్ద పరిస్థితి పరిశీలన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):**

పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదంటూ రైతులు చేసిన ఫిర్యాదుతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) గురువారం పట్టణంలోని పలు రైస్ మిల్లులను పరిశీలించారు. రైతులతో కలిసి మాట్లాడి సమస్యలు ఆలకించారు. అనంతరం మిల్లుల యజమానులతో మాట్లాడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొని సాగు చేసిన రైతాంగానికి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. అత్యధికంగా రైస్ మిల్లులు ఉన్న మిర్యాలగూడలో రైతులు ఇబ్బంది పడకూడదని, మిల్లర్లు సహకరించాలని కోరారు. గిట్టుబాటు ధర కోసం రైతు రోడ్డెక్కి పరిస్థితులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని, మిల్లర్లు కూడా అన్నం పెట్టే రైతన్నకు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీను, సర్పంచ్ ధనావత్ సిద్దు





నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

## -ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### పలు గ్రామాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 02,( ప్రజాజ్యోతి ):**

ప్రజా సంక్షేమం అభివృద్ధి, ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. గురువారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణంతో పాటు పలు గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, పలు శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామ సభల ద్వారా గుర్తించిన సమస్యలపై 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు, విధివిధానాలు ఖరారు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 నిర్మించి పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చామన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత



ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే, ప్రజా ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటికే ఆరు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. పేద కుటుంబాలకు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాలు లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామన్నారు. పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులను చేస్తున్నామన్నారు. ప్రజాదరణతో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు



చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం చింతపల్లి గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.